తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
14 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :

# జయహో కాంగ్రెస్

- రామగుండంలో ఎగిరిన కాంగ్రెస్ జెండా..
- 38 మంది కాంగ్రెస్ కార్పొరేటర్లుగా గెలుపు..
- 13 మంది బీఆర్ఎస్ గెలుపు..
- 05 ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి గెలుపు..
- 01 బీజేపీ..01 సీపీఐ..01 ఇండిపెండెంట్‌గా గెలుపు..











**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం కార్పొరేషన్‌కు జరిగిన ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జయహో అన్నది.శుక్రవారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు చేపట్టారు.ఓట్ల లెక్కింపులో 60 డివిజన్లకు గాను 38 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు.బీఆర్ఎస్ పార్టీ నుంచి 13 మంది అభ్యర్థులు గెలుపొందారు.05 ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నుంచి 05గురు అభ్యర్థులు గెలుపొందారు.అదే విధంగా బీజేపీ నుంచి-1, సీపీఐ-1, ఇండిపెండెంట్‌గా-1 గెలుపొందారు.గెలుపొందిన వారిలో మడిపెల్లి విజయ-మల్లేశ్ (కాంగ్రెస్-ఏకగ్రీవం), వెంగళ బాపు (కాంగ్రెస్), వడ్లూరి రవి (ఏఐఎఫ్‌బీ),కంకణాల మౌనిక (కాంగ్రెస్), మాటూరి సత్యప్రసాద్ (కాంగ్రెస్), ఆవుల శ్యామణి (బీఆర్ఎస్), ఏగోళపు రమాదేవి (కాంగ్రెస్), పర్లపల్లి పుష్పలత (ఏఐఎఫ్‌డీ),తాళ్లపల్లి యుగేందర్ (కాంగ్రెస్), అడ్డాల గట్టయ్య (బీఆర్ఎస్), కారంగుల రమ్య (ఏఐఎఫ్‌బీ), షేక్ బాబుమియా (కాంగ్రెస్), చుక్కల లావణ్య (కాంగ్రెస్), బదావత్ శంకర్‌నాయక్ (కాంగ్రెస్), బుర్ర శశికల (బీఆర్ఎస్),మందల రమ (బీఆర్ఎస్), స్వరూప అనుము (కాంగ్రెస్), దేవునపల్లి చక్రపాణి (కాంగ్రెస్), మారెల్లి సుశీల-రాజిరెడ్డి (కాంగ్రెస్), తాళ్ల చిన్నరాజయ్య (బీఆర్ఎస్), కందుల స్వరూప (కాంగ్రెస్), కన్నూరి భాగ్యలక్ష్మీ (కాంగ్రెస్), బెంద్రం సునిత (కాంగ్రెస్), కొలని కవితా-వెంకటరెడ్డి (కాంగ్రెస్), సిరిశెట్టి సతీష్ (కాంగ్రెస్), బదావత్ నర్సమ్మ (బీఆర్ఎస్), అయేషా (స్వతంత్ర), దారంగుల కుమార్ (బీఆర్ఎస్), నిమ్మరాజుల రజిని (బీఆర్ఎస్), ఇసంపల్లి అంజయ్య (కాంగ్రెస్), షాహెదా (కాంగ్రెస్), తోట మమత (బీజేపీ), మేరుగు భూలక్ష్మి (కాంగ్రెస్), స్వప్నప్రియ (కాంగ్రెస్), జంగంపల్లి రమాదేవి (కాంగ్రెస్), కల్వల పద్మావతి (కాంగ్రెస్), మిర్జా ఫజల్ బేగ్ (కాంగ్రెస్), నెలకంటి రాము (కాంగ్రెస్), తిప్పారపు మానస (కాంగ్రెస్), కజాంపురం జయప్రద (బీఆర్ఎస్), మార్కపురి సూర్య (సీపీఐ), పాతపెల్లి కావ్య (కాంగ్రెస్), దొంత శ్రీనివాస్ (కాంగ్రెస్), కర్రావుల దేవిడ్ రాజు (ఏఐఎఫ్‌బీ), కౌటం సతీష్ (కాంగ్రెస్), మహంకాళి స్వామి (కాంగ్రెస్), దాసరి సాంబమూర్తి (కాంగ్రెస్), రేణికుంట్ల నిర్మలాదేవి (కాంగ్రెస్), సాగి సంతోష్‌కుమార్ (కాంగ్రెస్), దూళికట్ట సతీష్ (కాంగ్రెస్), ఆకారపు రేఖ (బీఆర్ఎస్), చిదురాల నాగరాజు (ఏఐఎఫ్‌బీ), గట్ల రమేష్ (కాంగ్రెస్), ముస్తాఫ (కాంగ్రెస్), కర్క పద్మజ (బీఆర్ఎస్), కొమ్ము స్వప్న (కాంగ్రెస్), పాతపల్లి ఎల్లయ్య (కాంగ్రెస్), మేకల సమ్మయ్య (బీఆర్ఎస్), బాలసాని తిరుపతి గౌడ్(ఏఐఎఫ్‌బీ), మేకల శారద (బీఆర్ఎస్) ఎన్నికయ్యారు.



## పారిశ్రామిక ప్రాంత ప్రజలకు శిరసువంచి ధన్యవాదాలు

- అభివృద్ధిని మరింత ఉరకలు పెట్టిస్తా.. - బీఆర్ఎస్-బీజేపీ రెండు పార్టీలు ఒక్కటే..
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్..

**గోదావరిఖని, జనంసాక్షి :** పారిశ్రామిక ప్రాంత ప్రజలకు శిరసువంచి ధన్యవాదాలు తెలుపుతున్నానని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు.శుక్రవారం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇక నుంచి అభివృద్ధిని ఉరకలు పెట్టిస్తానన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో రామగుండం కార్పొరేషన్‌లో 38 మంది కార్పొరేటర్లుగా గెలుపొందడం అభినందనీయమన్నారు. పారిశ్రామిక ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. బీఆర్ఎస్-బీజేపీ పార్టీలు రెండు ఒక్కటేనన్నారు.రెండు పార్టీలు కలిసి కాంగ్రెస్‌కు సీట్లు రాకుండా కుట్ర పన్నారన్నారు.వారి కుట్రలు పనిచేయలేదన్నారు.పారిశ్రామిక ప్రాంత ప్రజలు అభివృద్ధిని ఆకాంక్షించి గెలిపించారన్నారు.రామగుండంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం గొప్ప విషయమన్నారు.కాంగ్రెస్ చేసిన అభివృద్ధి..సంక్షేమ పథకాలే గెలుపునకు నాంది అన్నారు.ఎన్నడూ లేని విధంగా ఈసారి బీజేపీ పార్టీ డబ్బులు పంచిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సమ న్యాయం చేసిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ అభ్యర్థులు చాల చోట్ల 1,11,21 ఓట్లతో ఓడిపోయారన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు మహాంకాళి స్వామి, పాతపెల్లి ఎల్లయ్య, నెలకంటి రాము, ముస్తాఫా, యుగేందర్, దూళికట్ట సతీష్, కౌటం సతీష్, కొలని కవితారెడ్డి, నాయకులు కాల్వ లింగస్వామి, తిప్పారపు శ్రీనివాస్, పాతపెల్లి కావ్య, తదితరులు పాల్గొన్నారు.



## 'కారు' దిగి కాంగ్రెస్‌లోకీ..

### ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ సమక్షంలో చేరిన గట్టయ్య..

**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం కార్పొరేషన్‌కు జరిగిన ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన అడ్డాల గట్టయ్య కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం సాయంత్రం చేరారు.రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో చేరారు.మక్కాన్‌సింగ్‌కు రాజ్‌ఠాకూర్ గట్టయ్యకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

# కరీంనగర్‌లో వికసించిన కమలం

- కరీంనగర్ కార్పొరేషన్ లో 35కు చేరిన బీజేపీ బలం - చక్రం తిప్పిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- మ్యాజిక్ ఫిగర్ దాటిన బీజేపీ..66 స్థానాలకుగాను 30 సొంతంగావిజయ కేతనం..
- ఫలితాల వెలువడ్డ కొద్దిసేపటికే 4గురు ఇండిపెండెంట్లు, ఒక ఏఐఎఫ్ బి కార్పొరేటర్ బీజేపీలో చేరిక

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మ్యాజిక్ ఫిగర్ దాటింది. మొత్తం 66 స్థానాలకు గాను బీజేపీ సొంతంగా 30 స్థానాలను కైవసం చేసుకుంది. మిగతా 36లో కాంగ్రెస్ 14, బిఆర్ఎస్ 09, ఇండిపెండెంట్ లు 08, ఎంఐఎం 03, ఏఐఎఫ్బి 02 గెలుపొందగా, ఫలితాలు వెలువడిన వెంటనే 13వ డివిజన్ నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన తెల్ల లక్ష్మి , ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున పోట చేసి గెలిచిన విపల సాయి జ్యోతి బీజేపీలో చేరారు. వీరిద్దరూ కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి విచ్చేసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఆ తరువాత కొద్దిసేపటికే ఇద్దరు బీజేపీ రెబల్ కార్పొరేటర్లు, మరో ఇండిపెండెంట్ సైతం బండి సంజయ్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకుని బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు. దీంతో బీజేపీ సంఖ్య 35కు చేరుకుంది. వాస్తవానికి కరీంనగర్ కార్పొరేషన్ కార్పొరేటర్ల సంఖ్య 66. వీరితోపాటు స్థానిక ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్ (బీఆర్ఎస్) కవ్వంపల్లి సత్యనారాయణ (కాంగ్రెస్), ఎంపీ బండి సంజయ్ (బీజేపీ) ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉన్నారు. దీంతో మొత్తం సభ్యుల సంఖ్య 69కి చేరనుంది. ఈ లెక్కన మ్యాజిక్ ఫిగర్ 35 కావాలి. బీజేపీ ఇప్పటికే 35కు చేరుకుంది. అవసరమైతే మరో ఇద్దరు బీజేపీ ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్క కొమరయ్య సైతం అవసరమైన పక్షంలో ఎక్స్ అఫీఫియో సభ్యులుగా చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. అయితే ఆ అవసరం పడే అవకాశాలు కన్పించడం లేదు. ఎందుకంటే మరో 5 గురు ఇండిపెండెంట్, ఏఐబీపీ తరపున గెలిచిన కార్పొరేటర్లు బీజేపీలో చేరేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. శనివారం రోజు వారంతా కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరనున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా




## చొప్పదండిలో 10 సీట్లు కైవసం చేసుకున్న కాంగ్రెస్

### మూడు సీట్లతో బిజెపి, బీఆర్ఎస్ కు ఒకే ఒక సీటు

**చొప్పదండి ,ఫిబ్రవరి 13 (జనం సాక్షి ):** మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది పట్టణంలోని 14 వార్డులకు 10 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందగా ,మూడు వార్డుల్లో బిజెపి అభ్యర్థులు ,ఒక వార్డులో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపొందారు.మొదటి వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వడ్లూరి సరిత సమీప బిజెపి పార్టీ అభ్యర్థి పెంచికల రమాదేవి పై 292 ఓట్లతో గెలుపొందగా, రెండో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొట్టే సునీత సమీప బీజేపీ పార్టీ అభ్యర్థి చేపూరి హేమపై 32 ఓట్లతో గెలుపొందగా, మూడో వార్డు లో బిజెపి పార్టీ అభ్యర్థి చిల్ల అర్చన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహేశుని సంధ్య పై 240 ఓట్లతో గెలుపొందగా, నాలుగో వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కనుమల్ల రాజశేఖర్ సమీప బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కొత్తూరు మహేష్ పై 72 ఓట్లతో గెలుపొందగా,7 ఏదో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వడ్లూరు అనూష బిజెపి పార్టీ అభ్యర్థి పెద్దెల్లి గీతాంజలిపై 297 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఆరో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒలుగొత్తుల సురేష్ తన సమీప బీజేపీ పార్టీ అభ్యర్థి 120 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా, ఏడవ వార్డులో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త సుమలత తన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోస్కుల నిర్మలపై 400 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా, ఎనిమిదవ వార్డులో బిజెపి పార్టీ అభ్యర్థి రాజన్నల రాజు తన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజన్నల విజయ పై 110 ఓట్లతో గెలుపొందగా, తొమ్మిదో వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుర్రం రాజేందర్ రెడ్డి తన సమీప పార్టీ అభ్యర్థి అనిల్ పై 17 ఓట్లతో గెలుపొందగా ,పదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుర్రం సుజిత్ రెడ్డి తన సమీప పార్టీ బిజెపి పార్టీ అభ్యర్థి గుర్రం చంద్రశేఖర్ రెడ్డి పై 279 ఓట్లతో గెలుపొందారు. 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిట్టల వెంకటేష్ తన సమీప బీజేపీ పార్టీ అభ్యర్థి అనుకోరు సాయికృష్ణ పై నాలుగు వందల అరవై ఆరు ఓటుతో గెలుపొండగా, 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముద్దం రాజేశ్వరి తన సమీప పార్టీ బిజెపి పార్టీ అభ్యర్థి బతిని కవితపై 29 ఓట్లతో గెలుపొందగా ,13వ వార్డులో బిజెపి పార్టీ అభ్యర్థి జిట్టమంగా తన సమీప పార్టీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింహాచలం తులసి పై 18 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా, 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెరుమళ్ళ మానస తన సమీప పార్టీ బిజెపి పార్టీ అభ్యర్థి సంగలహారికపై 389 ఓట్లతో గెలుపొందారు .గెలుపొందిన విద్యార్థులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎంపిక పత్రాలను అందజేశారు. ఎన్నికల కౌంటింగ్ ప్రశాంతంగా సాగేందుకు సీఐ ప్రదీప్ కుమార్ ,ఎస్సైలు నరేష్ రెడ్డి, వంశీకృష్ణలు పటిష్ట బందోబస్తు చేపట్టారు.

# బాకూరుపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లుల కమిటీ ఎంపిక



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 13, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండ లంలోని బాకూరుపల్లి గ్రామంలో గల అంగన్వాడీ టీచర్ వనిత ఆధ్వర్యంలో శుక్రవారం తల్లుల కమిటీని ఏక్రగీవంగా ఎన్నుకోవ డం జరిగింది. కమిటీ చెర్మన్‌గా గ్రామ సర్పంచ్ బొడ్డు జయశ్రీ భాగ్య రాజుని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం గ్రామంలోని చిన్నారులు అంగన్వాడీ కేంద్రానికి రావడంతో 6 నెలలు నిండిన ముగ్గురు పిల్లలకు అన్నప్రసన చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డ జయశ్రీ భాగ్యరాజు, ఉప సర్పంచ్ పడిగల రవీందర్, వార్డు సభ్యులు మహిళా సంఘం అధ్యక్షులు అడుప భాగ్యలక్ష్మి, హెల్త్ డిపార్ట్మెంట్ శిల్పా, ఆశావర్కర్ సారా, పాఠశాల హెచ్ఎం ప్రశాంత్, గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలే పార్టీని గెలిపించాయి

## చొప్పదండి అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాం

### కౌన్సిలర్లను అభినందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి, ఫిబ్రవరి 13( జనం సాక్షి ):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపొందించాయని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. శుక్రవారం వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆయన క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మెచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపొందించారని అన్నారు. చొప్పదండి పట్టణంలో 14 వార్డులకు గాను పదిమంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపొందించిన చొప్పదండి ప్రజలకు రుణపడి ఉంటామని అన్నారు. టిఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకులు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ఉన్న మమకారంతో పదిమంది అభ్యర్థులను గెలుపొందించిన చొప్పదండి ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు .చొప్పదండి పట్టణ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ,కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పనిచేసి చొప్పదండిని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో ఆంగ్ల భాష దినోత్సవం




**సదా శివనగర్ ఫిబ్రవరి 13( జనం సాక్షి)** మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల సదాశివ నగర్ యందు నైటింగేల్ ఆఫ్ ఇండియా సరోజినీ దేవి గారి జన్మదిన పురస్కరిం చుకొని ఈరోజు పాఠశాలలోఇంగ్లీష్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా విద్యార్థులు చాలా చురుకుగా పాల్గొని వర్కింగ్ మోడల్స్ ను తయారు చేయడం జరిగింది వారు తయారు చేసిన మోడల్స్ ను పాఠశాల లో ప్రదర్శించడం జరిగింది మిగతా విద్యార్థులందరూ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు గ్రామర్ కు సంబంధించిన అంశాలను నేర్చుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఒక స్కిట్ వేయడం జరిగింది దీనిద్వారా విలువల పట్ల అవగాహన కలిగించడం జరిగింది ఈ అంశాల పైన విద్యార్థులు అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు ముఖ్యంగాఇఆ –ఇఆ బబిబీటవనిబి బిజీశ్రీని లో భాగంగా మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత గురించి తెలియజేశారు

# మంత్రి శ్రీధర్ బాబు పాలనకు.. జై కొట్టిన మంథని ప్రజలు

## మంథని మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ

### 13 వార్డులకు గాను 11 వార్డులు కైవసం



**మంథని, (జనంసాక్షి) :** మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాలనకు.. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు మంథని మున్సిపల్ ప్రజలు జై కొట్టారు. మంథని మున్సిపల్ పరిధిలో మొత్తం 13 వార్డులు ఉండగా 11 వార్డులను కాంగ్రెస్ పార్టీ గెలుపొంది మంథని మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది. ప్రధాన ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ ఒక స్థానానికి పరిమితం కాగా .. బిజెపి ఖాతా తెరువలేదు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఒక స్థానాన్ని గెలుచుకుంది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కీలక మంత్రిగా..సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడిగా.. రాష్ట్ర పరిపాలన వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు.. తన సొంత నియోజకవర్గమైన మంథని నియోజక వర్గ సమగ్ర అభివృద్ధి, సంక్షేమం కోసం పెద్ద ఎత్తున నిధులను తీసుకువచ్చి అభివృద్ధి మార్కును చూపిస్తున్నారు. అంతేకాక మంథని పట్టణ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులను తీసుకువచ్చి మంథని మున్సిపాలిటీ రాష్ట్రంలోనే మోడల్ టౌన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. అన్న మంత్రి శ్రీధర్ బాబు కు తోడుగా తమ్ముడు టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు సైతం మంథని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంలో తనదైన పాత్ర పోషించారు. మంథని మున్సిపల్ ఒకటవ వార్డు కాంగ్రెస్ కుర్ర లింగయ్య, రెండో వార్డ్ కాంగ్రెస్ నూకల కమల్, మూడో వార్డు టిఆర్ఎస్ మాచిడి రాజుగౌడ్, నాలుగో వార్డ్ కాంగ్రెస్ ఎరుకల స్రవంతి రమేష్, ఐదవ వార్డు కాంగ్రెస్ ముస్కుల సహెందర్ రెడ్డి, ఆరో వార్డు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పోతరవేణ క్రాంతి, ఏడవ వార్డ్ కాంగ్రెస్ జంబోజు శ్రీమతి సమ్మయ్య, 8వ వార్డు కాంగ్రెస్ లైశెట్టి రజిత రాజు, 9వ వార్డు కాంగ్రెస్ మారుపాక నిహారిక నాగరాజు, పదవ వార్డ్ కాంగ్రెస్ పెంటరి రాజు, 11వ వార్డు కాంగ్రెస్ వోడ్నాల శ్రీనివాస్, 12 వార్డు కాంగ్రెస్ వేముల లక్ష్మిసమ్మయ్య, 13 వార్డు కాంగ్రెస్ ఎల్లంకి వంశీ లు గెలుపొందారు. 13 వార్డుల్లో గాను 11 వార్డులను కాంగ్రెస్ పార్టీ గెలుచుకొని మంథని మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకుంటున్నారు.

# కాలనిలో 7 డివిజన్‌లో 4 కాంగ్రెస్, 3 బీఆర్ఎస్ గెలుపు




**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 13 (జనంసాక్షి) :** కార్పోరేషన్ పరిధిలోని 8వ కాలనిలో 7 డివిజన్‌లకుగాను 4 కాంగ్రెస్, 3 బీఆర్ఎస్ గెలుపొం దాయి. 14 డివిజన్ కార్పోరేటర్‌గా బదావత్ శంకర్‌నాయక్ (కాంగ్రెస్), 17వ డివిజన్ కార్పోరేటర్ (కాంగ్రెస్) అనుము స్వరూపరాములు, 18వ డివిజన్ కార్పోరేటర్‌గా (కాంగ్రెస్) దేవనపల్లి చక్రపాణి, 19వ డివిజన్ కార్పోరేటర్ (కాంగ్రెస్) మారెల్లి సుశీలారాజిరెడ్డి, 16వ డివిజన్ కార్పోరేటర్ (బీఆర్ఎస్) మంద రమాకిషన్ రెడ్డి, 15వ డివిజన్ కార్పోరేటర్ (బీఆర్ఎస్) బుర్ర శశికళ ముత్యాలుగౌడ్, 20వ డివిజన్ కార్పోరేటర్ (బీఆర్ఎస్) తాళ్ల చిన్నరాజయ్య ఎంపిక అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

# ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల నుంచి.. మున్సిపల్ ఎన్నికల వరకు

**కాంగ్రెస్ గెలుపులో మాస్ లీడర్ "శ్రీనుబాబు" కీలక పాత్ర**

**అన్న నాయకత్వం.. తమ్ముడి వ్యూహ రచన**

**మంథని మున్సిపాలిటీపై ఎగిరిన కాంగ్రెస్ జెండా**



**మంథని, (జనంసాక్షి) :** గత ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల నుంచి మొదలు.. నేటి మంథని మున్సిపల్ ఎన్నికల వరకు కాంగ్రెస్ పార్టీ గెలుపులో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తమ్ముడు టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నారు. తాజాగా జరిగిన మంథని మున్సిపల్ ఎన్నికల్లో అన్న నాయకత్వంలో తమ్ముడి వ్యూహరచన ఫలించింది. దీంతో మంథని మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసింది. మాస్ లీడర్ గా కనిపించే శ్రీనుబాబు తమను నమ్ముకున్న వాళ్లకు మాత్రం ఆపద్బాంధవుడు. మున్సిపల్ ఎన్నికల్లో ఐదు రోజులు 13 వార్డుల్లో అన్ని తానై నడిపించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు నేటి మున్సిపల్ గెలుపులో కీలకపాత్ర పోషించాడు. వార్డుల వారిగా ఓటర్ల జాబిత తెచ్చుకోని ఏ స్థానంలో ఎలా కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం ముందుకు తీసుకపోవాలి, ఏయే అంశాలపై ప్రచారంలో ముందుకు సాగాలి అనే అంశంపై కీలక చర్చలు జరిపిన తీరు కార్యకర్త లలో జోష్ నింపింది. మున్సిపల్లోని కొన్ని వార్డులలో శ్రీను బాబు ఎంట్రీ తర్వాతే ప్రచారంలో మార్పు కనిపించింది. మున్సిపల్ విజయం తర్వాత శ్రీను బాబు వ్యూహల పై రాజధానిలో చర్చ నడవడం కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థులను గెలిపించే క్యాంపెయినర్ లిస్టో శ్రీనుబాబు పేరు రావడం అభిమానులలో చాలా సంతోషాన్ని ఇచ్చింది. పార్టీ లైను ప్రకారం కష్టపడిన ప్రతీ కార్యకర్త పోటీని తన పోటీగా తీసుకోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపి ంచిన శ్రీనుబాబుకు అధిష్టానం నుండి అభినం దనలు వెల్లువ దుతన్నా యి. మున్సిపల్ పరిధిలో కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున శ్రీధర్ బాబు, శ్రీను బాబు మాకు నాయకులు అవ్వ డం మా అదృష్టం అంటూ నిరాజ నాలు పడుతున్నారు. ఏ ఎన్నికైన శ్రీనుబాబు ఎంట్రీతో దాని రూపమే మారిపోతుంది. కార్యకర్తలకు ఏది మంచి.. ఏది చెడో గొప్పగా వివరించి నాయకత్వాన్ని బలోపేతం చేయడంలో సక్సెస్ అయిన శ్రీనుబాబు రాబోయే రోజులలో గొప్ప స్థానంలో ఉండాలని, ప్రజా ప్రతినిధిగా ఎన్నిక కావాలని మంథని నియోజక వర్గ కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు కోరుకుంటున్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనపై కళా ప్రదర్శన




**బోధన్, ఫిబ్రవరి 13 ( జనంసాక్షి ) :** మహిళాశిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ నిజామాబాద్ జిల్లా ఐసిడిఎస్ బోధన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అంకుర్ మీడియా కళాబృందంతో కొత్త బస్టాండ్ వద్ద శుక్రవారం బాల్య వివాహాల నిర్మూలనకై పాటలు ఆటలు నాటక రూపంలో ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాల(18 సంవత్సరాలు నిండని ఆడపిల్లకు 21 సంవత్సరాలు నిండని మగ పిల్లలకు) చెయడం వల్ల జరిగే నష్టాలు కంటికి కట్టినట్టుగా చూయించి, బాల్య వివాహాలు జరిపినట్లైతే పిల్లల హక్కులు కాలరాయబడతాయని, అదేవిధంగా వారి అభివృద్ధికి కుంటుపడుతుందన్నారు. ఆడపిల్లలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలంటే బాల్య వివాహాలను ఆపాలని, అందరం కలిసి ఆపుతామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అదేవిధంగా బాల్య వివాహాలు జరిపినట్లైతే చట్టపరంగా ఎలాంటి శిక్షలు ఉన్నాయో కూడా ప్రజలందరికీ తెలియజేశారు. డప్పు నృత్యాలతో ప్రజల్ని చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ఈడబ్ల్యూ డిఎంసి స్వప్న, జిఎస్ సౌమ్య, బోధన్ ప్రాజెక్టు సూపర్వైజర్లు నందిని, ఆసియా, హెల్త్ సూపర్వైజర్ అంగన్వాడి టీచర్ స్వరూప రాణి, జమున తదితరులు పాల్గొన్నారు

# 12వ వార్డులో గర్జించిన సింహం!!!

## ప్రజాభిమానానికే పట్టం

**అమిరిశెట్టి కుటుంబాన్ని గుర్తించిన ప్రజలు**



సుల్తానాబాద్,ఫిబ్రవరి 13(జనంసాక్షి) : జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ప్రజాభిమానాన్ని చూరగొన్న అమిరిశెట్టి కుటుంబాన్ని విజయం వరించింది. అందరికీ ఆమోద యోగ్యంగా ఉన్న కుటుంబంగా అమిరిశెట్టి కుటుంబానికి పేరు ఉంది. ఇటీవల చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలలో అమీరి శెట్టి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్టు ఖరారు కాకపోవడంతో ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా అమీరి శెట్టి శ్రావణి రాకేష్ నామినేషన్ వేసి వార్డు ప్రజల ఆదరాభిమానాలతో ఘన విజయం సాధించడం సంచలనం సృష్టించింది. పార్టీ ఏదైనా విజయం అమి రిశెట్టి కుటుంబానికిదక్కింది.

# మా నాన్న ఆశయ సాధన కోసం కృషి చేస్తా

## బిరుదు కృష్ణ



సుల్తానాబాద్,ఫిబ్రవరి 13(జనంసాక్షి) : స్వర్గీయ బిసి నేత బిరుదు రాజమల్లు ఆశయ సాధన కోసం పాటుపడతామని కాంగ్రెస్ పార్టీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా ఘన విజయం సాధించిన బిరుదు కృష్ణ స్పష్టం చేశారు. మా తండ్రి కీర్తిశేషులు బిరుదు రాజమల్లు ఆశయ సాధన కోసం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు. ఇది నా విజయం కాదని ప్రజా విజయమని ప్రజలకు ఎప్పుడు శిరస్సు వంచి పని చేస్తానన్నారు.

# ప్రజాక్షేత్రంలో నిలబడి గెలిచిన నేత తొర్రికొండ ప్రభాకర్

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 13(జనంసాక్షి) :** ప్రజా క్షేత్రంలో ఓటమిని లెక్కచేయకుండా తిరిగి విజయం వైపు పరుగులెత్తి గెలుపొందిన నేతగా 9 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తొర్రి కొండ ప్రభాకర్ రికార్డు సృష్టించారు. గతంలో ఎన్నిసార్లు ఓడిపోయిన తిరిగి మళ్లీ ప్రజల ఆశీర్వాదంతో గెలుపొంది తొమ్మిదో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా విజయం సాధించారు.

# బిఆర్ఎస్ పార్టీ వ్యక్తులపై ప్రత్యర్థుల దాడి



**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 13 (జనం సాక్షి),** సిరిసిల్లలోని బివై నగర్ 31 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ వర్గీయులకు, కాంగ్రెస్ పార్టీ వర్గీయులకు పెద్ద ఎత్తున గొడవ జరిగింది. బిఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థి పాసికంటి రమ్య వర్గీయులపై ప్రత్యర్థి వర్గీయులైన వ్యక్తులు దాడికి దిగగా పలువురికి గాయాలైనట్లు సమాచారం. దీంతో బి ఆర్ ఎస్ నాయకులు సంఘటనా స్థలానికి చేరుకొని పోలీసులతో వాగ్వివాదానికి దిగి దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలని పోలీసులను కోరారు. ఎట్టకేలకు పోలీసులు గుమికూడిన వారిని చెదరగొట్టారు. పోలీసులు దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని నచ్చజెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

# మంథని మున్సిపల్ పై ఎగిరిన కాంగ్రెస్ జెండా

## 13 వార్డులకు గాను 11 వార్డులు కైవసం

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పై పై కాంగ్రెస్ జెండా ఎగిరింది. మొత్తం 13 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 11, ఇండిపెండెంట్ 01, బీఆర్ ఎస్ 01 అభ్యర్థులు గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థులు 01 వార్డులో కర్రు లింగయ్య 221 ఓట్ల మెజారిటీ, 2 వార్డులో నూకల కమల్ 212 ఓట్ల మెజారిటీ, 4 వార్డులో ఎరుకల స్రవంతి 164 ఓట్ల మెజారిటీ, 5 వార్డులో ముసుకుల సహేందర్ రెడ్డి 53 ఓట్ల మెజార్టీ, 7 వార్డులో జంబోజు సమ్మయ్య 63 ఓట్ల మెజారిటీ, 8 వార్డులో నరేడ్ల విజయలక్ష్మి 362 ఓట్ల మెజారిటీ, 9 వార్డులో మారుపాక నిహారిక 327 మెజార్టీ, 10 వార్డులో పెంటరి రాజు 396 ఓట్ల మెజారిటీ, 11 వార్డులో వోడ్నాల శ్రీనివాస్ 270 ఓట్ల మెజారిటీ, 12 వార్డులో వేముల విజయలక్ష్మి 202 ఓట్ల మెజార్టీ, 13 వార్డులో ఎల్లంకి వంశీ 264 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు విజయం సాధించారు. మూడవ వార్డులో 43 ఓట్ల మెజారిటీతో బిఆరెస్ అభ్యర్థి మాచిడి రాజు గౌడ్ గెలుపొందారు. మంథని ఆరవ వార్డులో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పోతార వేణి శ్రీలత క్రాంతి 474 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు.



# చిన్న వయసులో భాకం సాయికుమార్ అరుదైన రికార్డు



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 13(జనంసాక్షి) :** ఈనెల 11న,జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఆరవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భాకం సాయి కిరణ్ చిన్న వయసులో కౌన్సిలర్ గా భారీ మెజార్టీ తో విజయం సాధించి అరుదైన రికార్డు సాధించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, బాకం సాయి కిరణ్ కు కౌన్సిలర్ గా టికెట్ ఇచ్చి యువతకు ప్రాధాన్యత ఇచ్చారు. దీంతో బాకం సాయికిరణ్ ఆరో వార్డులో ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీ తో గెలుపొందడం సంచలనం సృష్టించింది. ఈ సందర్భంగా ఆరవ వార్డు కౌన్సిలర్ గా భారీ మెజార్టీతో ఘన విజయం సాధించిన భాకం సాయి కిరణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే విజయరమణారావు ఆశీస్సులతో ఆరవ వార్డు ప్రజల దీవెనలతో, గెలుపొందిన తాను ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తానని ప్రజల కోసమే జీవిస్తానని స్పష్టం చేశారు.

# వర ప్రదీప్ ఓటమెరుగని నాయకుడు

## ప్రజల ఆశీర్వాదంతో ఏడవ వార్డులో విజయం

**ఎక్కడ పోటీ చేసిన ఓటమెరుగని నాయకుడు**



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 13(జనంసాక్షి) :** ఏ వార్డులో పోటీ చేసిన ఓటమె రుగని నాయకుడు వర ప్రదీప్. గత కొన్ని సంవత్సరాలు గా రాజకీయ ప్రజాక్షేత్రంలో వార్డు మెంబర్ గా కౌన్సిలర్ గా ఓటమెరుగని నాయకు నిగా గుర్తింపు పొంది, నేడు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గణ విజయం సాధించి హ్యాట్రిక్ ప్రజా నేతగా గుర్తింపు పొందారు. ఏ వార్డులో ఎక్కడ పోటీ చేసిన ఓటమెరుగని నాయకునిగా గుర్తింపు పొంది, నేడు ప్రజాక్షేత్రంలో నిలిచారు.

# ప్రజా నేతగా గుర్తింపు పొందిన గాజుల రాజమల్లు

## పోటీ ఉన్నా, గాజుల వైపే ప్రజలు



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 13(జనంసాక్షి) :** ప్రజాకే ్షత్రంలో ఎంత పోటీ ఉన్నా ,ప్రజల పక్షాన నిలబడి గెలుపొందిన నాయకుడు గాజుల రాజమల్లు. జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గాజుల రాజమల్లు రెండవ వార్డులో పోటీచేసి ప్రజల ఆశీర్వాదంతో రెండవసారి విజయం సాధించి రికార్డు సృష్టించారు. ప్రజల పక్షాన నిలబడి ప్రజాక్షేత్రంలో నిత్యం పనిచేసిన నాయకునిగా గుర్తింపు పొంది నేడు మరోసారి కౌన్సిలర్ గా పోటీచేసి విజయం సాధించడం అరుదైన విషయం. గాజుల రాజ మల్లు విజయంతో రెండవ వార్డులో ఆనందోత్సవాలు వ్యక్తం అవుతున్నాయి.

## పెద్దపల్లి మున్సిపల్ 18 వ వార్డులో కొలిపాక సంపత్ ఘనవిజయం



**పెద్దపల్లి,ఫిబ్రవరి 13(జనంసాక్షి)** : పెద్దపల్లి మున్సిపల్ ఫార్వర్డ్ బ్లాక్ (సింహం)18 వార్డు కొలిపాక సంపత్ 33 వార్డు గంగుల సంధ్యా రాణి సతీష్ వార్డు కౌన్సిలర్ గా ప్రత్యర్థి అభ్యర్థిపై విజయం సాధించారు. పట్టణంలో విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్.

## గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో 2వ రోజు టాస్క్ శిక్షణ తరగతులు



**పెద్దపల్లి,ఫిబ్రవరి 13(జనంసాక్షి)** : టాస్క్ రెండవ రోజు శిక్షణలో భాగంగా సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ భవాని జాబ్ ఆపర్చునిటీ గురించి ప్రొఫెషనల్ ఎథిక్స్ మరియు ఇంటర్వ్యూ ప్రిపరేషన్ గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా ఉద్యోగ అవకాశాలు ఎక్కడ ఉన్నాయి జాబ్ పోర్టల్ ద్వారా సోషల్ మీడియా కొన్ని వెబ్సైట్లో ద్వారా తెలుసుకొని అప్లై చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రొఫెషనల్ ఎథిక్స్ లో భాగంగా బిహేవియర్, బాడీ లాంగ్వేజ్, మర్యాదగా మాట్లాడే విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఇంటర్వ్యూ స్కిల్స్ లో భాగంగా కమ్యూనికేషన్ స్కిల్స్,ఇంటర్వ్యూ ఫేస్ చేసే నైపుణ్యాలు, రెజ్యూమ్ తయారు చేయడం,ఈమెయిల్ చేసే విధానం మరియు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు సాధించడానికి అవసరమయ్యే నైపుణ్యాలు బోధించారు కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మూడు రోజుల టాస్క్ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే .రవీందర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 29వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇల్లందుల రజనీకృష్ణమూర్తి హ్యాట్రిక్ విజయం సాధించారు



**పెద్దపల్లి,ఫిబ్రవరి 13(జనంసాక్షి)** : మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికల్లో పెద్దపల్లి 29వ వార్డు నుండి విజయం సాధించిన ఇల్లెందుల రజిని శుక్రవారం జరిగిన కౌంటింగ్ లో 218 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. మూడు పర్యాయాలుగా ఇల్లందుల రజని కృష్ణమూర్తిలు విజయం సాధించడం విశేషం. రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి విజయం సాధించగా మరోసారి బిఆర్ఎస్ నుండి పోటీ చేసి విజయం సాధించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో ఈరోజు ఘన విజయం సాధించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ అందించడంతోపాటు వార్డులో ప్రచారం చేసి తమ గెలుపులో కీలకపాత్ర పోషించారన్నారు. గత రెండేళ్లుగా పట్టణంలో ఎమ్మెల్యే చేసిన కృషి తమకు మంచి ఫలితాన్ని అందజేసింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు ప్రజలకు రుణపడి ఉంటాం. గత మూడు పర్యాయాలుగా తమను గెలిపిస్తున్న 29వ వార్డు ప్రజలకు తుది శ్వాస విడిచే వరకు రుణపడి ఉంటామని కౌన్సిలర్ గా గెలుపొందిన ఇల్లందుల రజని కృష్ణమూర్తి తెలియజేశారు.

## కాసులపల్లి అంగన్వాడి కేంద్రంలో ఏఎల్ఎమ్స్ కమిటీ కార్యక్రమం

**పెద్దపల్లి,ఫిబ్రవరి 13(జనంసాక్షి)** : పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం గ్రామ సర్పంచ్ గద్దెల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎఎల్ఎమ్స్ కమిటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనికి కమిటీ సభ్యులందరూ హాజరు కాగా సర్పంచ్ వారితో వివిధ అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్మూర్ మున్సిపాలిటీకి ప్రజల తీర్పు

### అత్యధికంగా కాంగ్రెస్ పార్టీకి 19 స్థానాలు
### రెబల్స్ బెడదతోనే పార్టీల ఓటమి
### చైర్మన్ పీఠం ఎవరికి దక్కేను

**ఆర్మూర్, ఫిబ్రవరి 13 (జనంసాక్షి):** ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల్లో రాజకీయ చైతన్యం చురుగ్గా ఉందని రుజువు చేశారు. అహంకారం,అసలైన వ్యక్తిత్వానికి మధ్య జరిగిన పోటీలో న్యాయ నిర్ణేతలను ప్రజలు ఖచ్చితత్వంగా తీర్పును ఇచ్చారు. పార్టీలు ఏవైనా కొత్త రాజకీయ నాయకులను పరిచయం చేసి ఎన్నుకున్నారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా నిలబడి పోటీలోఉంటాం అనుకున్న వారికి ప్రజల ఓటు అనే వజ్రాయుధంతోఓడించారు. నేనంటే నేను అని ప్రచారం,డబ్బు ప్రవాహంలో మారి పంచిన అసలైన నాయకులకు ప్రజలు పట్టం కట్టారు. ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో వార్డుల్లో రెబల్స్ పోటీ బెడద ఎక్కువ కావడమే కొందరి ఓటమికి ప్రధాన కారణంగా తెలిసిందికాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో ఆర్మూర్ మున్సిపాలిటీలో 19 స్థానాలు కైవసం చేసుకుంది. బిజెపి ఎమ్మెల్యే ఆర్మూర్ నియోజకవర్గంలో అధికారంలో ఉన్న మున్సిపాలిటీ లో కొన్ని వార్డుల్లో అభ్యర్థులను నిల్పకపోవడంతో ప్రజలకు కొన్ని సందేహాలు నివృత్తి కాక 8 స్థానాలను గెలుచుకుంది. ఎమ్మెల్యే బలమైన అభ్యర్థులను నిలబెట్టి ఉంటే సంఖ్య రెండంకేల స్థానంలో ఉండేది. బిఆర్ఎస్ పార్టీని అసలు జీరో కే పరిమితం చేద్దామనుకున్నా,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి రాజకీయ చతురత పనిచేసింది. బిఆర్ఎస్ ఉనికిని కాపాడుకునేలా 5 స్థానాలుదక్కిం చుకుంది. ఈసారి ఇండిపెండెంట్ అభ్యర్థులు మూడు వార్డుల్లో స్థానాలు గెలిచి ప్రజల్లో హౌరా అనిపించారు. ఎంఐఎం మళ్లీ తన సింగిల్ డిజిట్ ను తీసుకువచ్చింది. కాంగ్రెస్ పార్టీలోనే లోతుగా కొందరిని ఓడించాలన్న సంకల్పం తిరిగి వారి వైపే చూసిందన్నట్టు సమాచారం. కాంగ్రెస్ పార్టీ నుండి 17వ వార్డులో ఏబి చిన్న శ్రీదేవి పోటీలో ఉండడంతో కొందరు నాయకులు తమంత తామే చైర్మన్ పోటీ నుండి తప్పుకున్నారు. చివరి క్షణం వరకు గెలిస్తే చైర్మన్ పీఠం వారికే దక్కుతుందని పుకార్లు చక్కర్లు కొట్టాయి. అదే




వార్డులో బిజెపి పార్టీ అభ్యర్థిని నిలబెట్టకపోవడం కాంగ్రెస్ పార్టీకే మరింత బలం చేకూరింది. ప్రధానంగా ఆయా వార్డులో అభ్యర్థి సరిగా ప్రచారం చేయకపోవడమే ప్రధాన కారణంగా తెలిసింది. అయినప్పటికీ బిఆర్ఎస్ పార్టీ 17వ వార్డులో గెలుపును ఖరారు చేసి అందరిని ఆశ్చర్యపరిచింది. కనీసం కౌన్సిలర్ గా కూడా వారు పెద్ద పదవుల్లో ఉండడం ఏంటని కొందరు పెదవి విరిచారు. చైర్మన్ పీఠంలో దక్కించు కోవాలనుకున్న కందేశ్ సంగీత శ్రీనివాస్,జ్యోతి మారుతి రెడ్డి,మోత్కూరి లింగ గౌడ్ వార్డుల్లో ఓటమి చెంది వారికి నిరాశ మిగిలింది.

**చైర్మన్ పీఠం ఎవరికి దక్కేను..**

ప్రస్తుత ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 19 స్థానాలు గెల్చుకోవడంతో చైర్మన్ పీఠం ఎవరికి దక్కుతుందని అంచనా వేస్తున్నారు. మహిళ జనరల్ రిజర్వేషన్ రావడంతో ఆశావాహులకు నిరాశ మిగలడం జరిగింది. అసలు కౌన్సిలర్ గా కూడా గెలుస్తామో లేదో అనుకున్న వారికి చైర్మన్ పీఠం దక్కేలా కనబడుతుంది. 19వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిచిన విజయ్ అగర్వాల్ సోదరి దియా అగర్వాల్ వార్డును గెలిచి రాష్ట్ర సలహాదారు,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి కానుకగా ఇస్తామని మీడియా ముఖంగా చెప్పారు.

15వ వార్డు నుండి గోనె లహరి,29వ వార్డు నుండి బట్నసే తిరుమలకు చైర్మన్ పీఠం దక్కించు కోవాలన్న ఆత్రుతతో ఉన్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. చైర్మన్ పీఠంలో ఉన్న వారంతా రాజకీయ అనుభవం లేని కొత్త ముఖాలు కావడమే విశేషం.

# చొప్పదండి మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

### బోయినపల్లిలో టపాసులు, స్వీట్లు పంపిణీతో ఘన సంబరాలు



**బోయిన్ పల్లి ఫిబ్రవరి 13 (జనం సాక్షి)** శుక్రవారం రోజు వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో చొప్పదండి మున్సిపాలిటీని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 85 శాతానికి పైగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న నేపథ్యంలో బోయినపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని ఆదరించి ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన చొప్పదండి పట్టణ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నాయకత్వంలో మండల ప్రజల సహకారంతో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని, మండలలలోని ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సెస్ డైరెక్టర్ కొట్టపెల్లి సుధాకర్, సర్పంచ్‌లు నల్ల మోహన్, ఏనుగుల కనుకయ్య, ఉయ్యాల శ్రీనివాస్, కౌడగాని వెంకటేష్, గంగాధర లక్ష్మన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు మెరుపుల మహేష్, సంబ లక్ష్మిరాజ్యం, సత్యనా వెంకటేష్, నేరెళ్ల ధనుంజయ్, దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ఏర్పాట్లు చేయించిన గుంజపడుగు సర్పంచ్

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు శ్రీ శ్రీ మిట్ట మల్లన్న స్వామి దేవాలయానికి వెళ్ళే దారి ని మహా శివ రాత్రి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం గ్రామ సర్పంచ్ దండెవేన సంధ్య - బానేష్ సర్పంచ్ ట్రాక్టర్ బ్లేడు సహాయంతో శుభ్రం చేయించారు. దీంతో గ్రామ ప్రజలు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## అల్లిపూరు అంగన్వాడి3 కేంద్రమునకు కుర్చీలు పంపిణీ

**జనం సాక్షి రాయికల్ :** శుక్రవారం రోజున ఐసిడిఎస్ ప్రాజెక్ట్ జగిత్యాల రాయికల్ మండలములోని అల్లిపూర్ 3 అంగన్వాడీ కేంద్రమునకు సి డి పి ఓ ఆధ్వర్యములో క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేయడము ప్రీ స్కూల్ పిల్లలకు 20 చిన్న కుర్చీలు గర్భిణీ బాలింతలకు నాలుగు కుర్చీలు పిల్లలకు జంపు కానలు రెండు స్పాన్సర్డ్ చేయడం జరిగినది. తల్లులు పిల్లలు అభినందనలు తెలియచేయడం జరిగినది ఈ కార్యక్రమానికి రీజినల్ మేనేజర్ చంద్రశేఖర్, ఏరియా మేనేజర్ నరసింహ సి డి పి ఓ మమతసూపర్వైజర్ రాధా అంగన్వాడి టీచర్ గంగు తల్లులు పిల్లలు ఆయా తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

## 16 కాంగ్రెస్, 8బీఆర్ఎస్, 5బీజేపీ, ఒకటి స్వతంత్ర అభ్యర్థి విజయం

**హుజూరాబాద్, ఫిబ్రవరి 13 (జనం సాక్షి) :**హుజూరాబాద్ మున్సిపోల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటి మున్సిపాలిటీని కైవసం చేసుకుంది. 30 వార్డులకు జరిగిన ఎన్నికల్లో 16 సీట్లు కాంగ్రెస్. 8 సీట్లు బీఆర్ఎస్, 5 సీట్లు బీజేపీ, ఒక స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. అయితే మున్సిపల్ చైర్మన్ కోసం అవసరమైన 16 కాంగ్రెస్ సీట్లు సాధించి వేరే పార్టీ మద్దతు అవసరం లేకుండా చైర్పర్సన్ సీటును తీసుకోనుంది. 1వ వార్డు కౌన్సిలర్ గా మ్యాకల స్వరూప (కాంగ్రెస్), 2వ వార్డు కౌన్సిలర్ గా సమీరా గఫార్ (బీఆర్ఎస్), 3వ వార్డు కౌన్సిలర్గా గందె శ్రీనివాస్ (బీఆర్ఎస్), 4వ వార్డు కౌన్సిలర్ గా ప్రతాప తార తిరుమల్ రెడ్డి (బీఆర్ఎస్), 5వ వార్డు కౌన్సిలర్ సొల్లు సునీత (కాంగ్రెస్), 6వ వార్డు కౌన్సిలర్ బండ సింధూజ (బీఆర్ఎస్), 7వ వార్డు కౌన్సిలర్ గా బండ నరేష్ (బీఆర్ఎస్), 8వ వార్డు కౌన్సిలర్ గూడూరి అంజలి (కాంగ్రెస్), 9వ వార్డు కౌన్సిలర్ గా ఇల్లందుల సమ్మయ్య (కాంగ్రెస్), 10వ వార్డు కౌన్సిలర్ కోలుగూరి సుమలత (కాంగ్రెస్), 12వ వార్డు కౌన్సిలర్ (బీజేపీ), 11వ వార్డు కౌన్సిలర్ గా జున్నోతు భాస్కర్ వర్ధినేని రవీందర్రావు, 13వ వార్డు కౌన్సిలర్ గా సందమల్ల పుణ్య బాబు, 14వ వార్డు కౌన్సిలర్ గా వజ్జపల్లి వెంకటేశ్వర్లు (కాంగ్రెస్), 15వ వార్డు కౌన్సిలర్ బానోతువెంకట్(కాంగ్రెస్), 16వ వార్డు కౌన్సిలర్ గా బండ



వెన్నెల (కాంగ్రెస్), 17వ వార్డు కౌన్సిలర్ గా మహమ్మద్ ఖాలీద్ (కాంగ్రెస్), 18వ వార్డు కౌన్సిలర్ గా ప్రతాప మంజుల కృష్ణ, 19వ వార్డు కౌన్సిలర్ గా గోస్కులరాజ్ కుమార్ (స్వతంత్ర అభ్యర్థి), 20వ వార్డు కౌన్సిలర్ గా దామెర అనూష అనురాగ్ రోహిత్ (బీజేపీ), 21వ వార్డు కౌన్సిలర్ పంజాల మనోజ్ (బీజేపీ), 22వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి శ్రీలేఖ (కాంగ్రెస్), 23వ వార్డు కౌన్సిలర్ కాశీధర్ లక్ష్మీదుర్గ (బీజేపీ), 24వ వార్డు కౌన్సిలర్గా నాంపల్లి శ్రీనివాస్ (కాంగ్రెస్), 25వ వార్డు కౌన్సిలర్ గా కొండ ప్రశాంతి (బీజేపీ), 26వ వార్డు కౌన్సిలర్ గా కేసిరెడ్డి లావణ్య నర్సింహా రెడ్డి (బీఆర్ఎస్), 27వ వార్డు కౌన్సిలర్ గా కోయాల్కారు భారతి బాలాజీ (కాంగ్రెస్), 28వ వార్డు కౌన్సిలర్ గా తాళ్లపల్లి రమేష్ (కాంగ్రెస్), 29వ వార్డు కౌన్సిలర్ గా బోరగాల మొగిలి (కాంగ్రెస్), 3వ వార్డు కౌన్సిలర్ గా రొంటాల సుహాసిని (కాంగ్రెస్)లు గెలుపొందారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రంలో వసతులపై విలేకరుల ఆగ్రహం కమిషనర్ ను నిలదీత



**బోధన్, ఫిబ్రవరి 13 ( జనంసాక్షి ) :** శుక్రవారం జరిగిన బోధన మున్సి పల్ ఓట్ల లెక్కింపు కేంద్రంలో విలేకరులకు సరైన రీతిలో సౌకర్యాలు కల్పించక పోవడ ంపై గుర్తింపు పొందిన విలేకరులు కమిషనర్ ను నిలదీశారు. మున్సిపల్ ఎన్నికల అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి మీడియా పాయింటు వద్దకు వచ్చి విలేకరులకు అన్ని సౌకర్యాలు కల్పించారని ప్రశ్నించారు. దాంతో అక్కడే ఉన్న గుర్తింపు పొందిన విలేకరులు మీడియా పాయింట్ వద్ద రాజకీయ నాయకులను కూర్చోబెట్టడం జరిగిందని, అలాగే కనీసం నీటి వసతి సైతం కల్పించిన పాపాన పోలేదని అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే అభ్యర్థులను సైతం లోనికి పంపకుండా మీడియా సెంటర్ వద్దనే ఉంచారని దాంతో తాము ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని విలేకరులు స్పష్టం చేశారు. మీడియా ఇంచార్జ్ ఇచ్చిన అధికారి సరైన రీతిలో వసతులు కల్పించక పోవడంతో విలేకరులు నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణను నిలదీయడంతో పాటు విలేకరులకు సరైన సౌకర్యాలు కల్పించడంలో బల్దియా అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. అబ్జర్వర్ ఆదేశాలతో విలేకరులకు నీటి వసతి సౌకర్యాన్ని కల్పించారు. అవగాహన లేని అధికారులతోనే ఇలాంటి పరిస్థితి నెలకొంటుందని విలేకరులు స్పష్టం చేశారు.

## రాయికల్ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు వీరే



**జనం సాక్షి రాయికల్:**రాయికల్ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయింది. హోరా హోరీగా సాగిన ఎన్నికల ప్రచారం ముగిసి ఓట్ల లెక్కింపు అభ్యర్థుల గెలుపు గుర్రాలు పార్టీల వారీగా ఉన్నాయి.కాంగ్రెస్ వార్డుల వారీగా 3, 8,10,మొత్తం 3 స్థానాలు గెలుపొందారు.బీజెపి వార్డుల వారిగా 1,5, 6,11,12 మొత్తం 5 స్థానాలు గెలుపొందారు.బిఆర్ఎస్ వార్డుల వారిగా 2,4,7, మొత్తం 3 స్థానాలు గెలుపొందింది.ఇండిపెండెంట్ అభ్యర్థి 9,వార్డు మొత్తం ఒక్క స్థానాలు గెలుపొందారు. వీరికి పట్టణ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

## రెండేళ్ల ప్రజా పాలనకు.. ప్రజల ఆమోద ముద్ర

### ప్రజా ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి ఈ ఫలితాలే నిదర్శనం

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రెండేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనకు ప్రజల ఆమోద ముద్ర అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇది కేవలం రాజకీయ గెలుపు మాత్రమే కాదని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై ఉన్న తిరుగులేని విశ్వాసానికి నిదర్శనమని శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. తమ స్వార్థ రాజకీయాల కోసం తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బ తీయడమే అజెండాగా పెట్టుకున్న శక్తులకు ఈ ప్రజా తీర్పు ఓ చెంప దెబ్బ అని వ్యాఖ్యానించారు. ఓ వైపు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతూనే.... మరోవైపు అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల చెంతకు చేర్చాలన్న మా ప్రభుత్వ సంకల్పానికి ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. ఈ గెలుపు ప్రభుత్వంపై బాధ్యతను మరింత పెంచిందని, ఈ స్ఫూర్తితో తెలంగాణను అన్ని రంగాల్లోనూ ఇతర రాష్ట్రాలకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేసి తీరుతామన్నారు. అబద్ధపు ప్రచారాలను నమ్మకుండా, అభివృద్ధికి పట్టం కట్టిన ప్రజలకు.... ఈ ఎన్నికల్లో విజయం కోసం ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మార్గ నిర్దేశనంలో, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో అహర్నిశలు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయ కులకు, కార్యకర్తలకు మంత్రి శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు.

## అంతటి పుష్పలత భారీ మెజార్టీతో విజయం



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 13(జనంసాక్షి) :** మాజీ ఉమ్మడి జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు అంతటి పుష్పలత పదవ వార్డు కౌన్సిలర్ గా భారీ మెజార్టీతో గెలుపొందారు. రాజకీయ నేపథ్యం కలిగిన కాంగ్రెస్ కుటుంబంగా గతంలో సుల్తానాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా సేవలందించి సుల్తానాబాద్ను ఆదర్శంగా తీర్చిదిద్దారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సతీమణి అంతటి పుష్పలత కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుపొందడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మొగిలిపేట్ గ్రామంలో ఇటీవల ట్రాక్టర్ బోల్తాపడి మరణించిన కుటుంబాలను ప్రభుత్వము అన్ని విధముగా ఆదుకోవాలి



**మల్లాపూర్, ఫిబ్రవరి 13(జనంసాక్షి)** మండలం లోని మొగిలిపేట గ్రామ శివారులో ట్రాక్టర్ బోల్తాపడి మరణించిన పెద్దిరెడ్డి గంగు, వైష్ణవి, సంపంగి సాయమ్మ, మంగళారపు లలిత, కుటుంబాలను కోరుట్ల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ పరామర్శించి. ధైర్యముగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వము మరణించిన కుటుంబాలను అన్ని విధములుగా ఆదుకోవాలని ఎందుకంటే నిరుపేద కుటుంబాలు కుటుంబాలు రెక్క ఆడితే కానీ డొక్కాడని కుటుంబాలు,రోజువారి కైకిల్ చేసుకొని బ్రతుకుతున్న నిరుపేద నిరుపేద కుటుంబాలను వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి వర్యులు, జిల్లా కలెక్టర్, వెంటనే స్పందించి మరణించిన కుటుంబాలకు ప్రభుత్వము తరఫున 20 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చనిపోయిన కుటుంబాలను ప్రభుత్వము వెంటనే పరామర్శించి అలాగే ట్రాక్టర్ బోల్తా పడి గాయాలు అయిన వారికి కూడా అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి ఎండి రఫీ ఉద్దీన్ ఉపాధ్యక్షులు మహాదేవ్. తెలుగు యువత నాయకులు ఎండ్ సుల్తాన్. విజయ్. పాల్గొన్నారు అలాగే మొగిలిపేట గ్రామస్తులు ఎల్లయ్య, ధర్మరాజు, గంగు, పోషవ్వ, గంగాధర్, రమేష్, శృతి,స్వాతి,సంజన, పాల్గొన్నారు

## కష్టపడి చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తేవాలి




**ముస్తాబాద్ ఫిబ్రవరి 13 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని పదవ తరగతి విద్యార్థులకు వీడుకోల్ వేడుకలు ఘనంగా నిర్వహించిన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ రాజన్న సిరిసిల్ల జిల్లా డి సి ఓ జేజే తెరిసా మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి పదవ తరగతి మొదటి మెట్టు దీని తర్వాత మీ భవిష్యత్ మీ చేతుల్లోనే ఉంటుంది సెల్ఫోన్ వదిలి పుస్తకల్ చదవాలి. మంచి గుర్తింపు తీసుకోవచ్చు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, మండల విద్యాధికారి నిమ్మల రాజిరెడ్డి, పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు, పి జ్యోతి ప్రిన్సిపాల్ వేములవాడ, విశ్వనాథం బోయిన్పల్లి, పేరెంట్స్ కమిటీ చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల యొక్క ఆటపాటలు డాన్సులు కిల్లంతలు మార్మోగింది

## చెట్లు లేనిదే బతుకే లేదు- మానవజాతికి మెతుకే లేదు



**గంభీరావుపేట ఫిబ్రవరి 13 (జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శుక్రవారం రోజు "తల్లి చెట్టు " పూజా కార్యక్రమాన్ని ఎకోక్లబ్, వృక్ష శాస్త్రం విభాగ అధ్యాపకులు సుచరణ్ ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. వి. విజయలక్ష్మి అధ్యక్షతన "తల్లిచెట్టు పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అందులో భాగంగా మన ప్రాంతంలోని పెద్ద వృక్షాలను సంరక్షించడం ద్వారా ఎన్నో జీవరాసులకు ఆవాసం గాను, మృత్తిక సంరక్షణలోనూ, సకాలంలో వర్షాలు పడుటలోను తల్లి చెట్టు ఎంతగానో సహాయపడతాయని తెలియజేశారు. కళాశాల విద్య కమిషనర్ ఆదేశాల మేరకు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ తో చేసుకున్న ఒప్పందం ప్రకారం కళాశాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ప్రిన్సిపాల్ తెలిపారు. తదనంతరం అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థుల చేత పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్.డాక్టర్. ఎం. ప్రభాకర్ పాక ధర్మపురి,టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. శ్రావణ్ కుమార్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్. డాక్టర్. ఎన్ ఆదివిష్ణు, డాక్టర్. కె.వి. బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్,మహేష్ జగన్నాథం,భార్గవి, దీపిక,రమ్య రవీందర్,శంకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.